
ప్రజాశక్తి
మంగళవారం 28 జనవరి 2025 5 అనంతపురం



ఉత్తమ సేవలకు ఉత్తి చేతులు..!



Sl. No	Name of the Employee(in English)	Designation of Employee	Mobile Number Emp ID	Reasons should be mentioned clearly/specifically that in which field he/she has excellent performance	
1	2	3	4	5	6
18	T.Manopriya	Community Organizer	9493538819 Emp.ID:1006115624	Implementation of all Central & State Govt. related Schemes for SHG Members	Recommended
19	G.Sumanadurga	Community Organizer	9493537113 Emp.ID:1002577338	Implementation of all Central & State Govt. related Schemes for SHG Members	Recommended
20	A.Vanajakshi	Community Organizer	9493538590 Emp.ID:1002578079	Implementation of all Central & State Govt. related Schemes for SHG Members	Recommended
21	Smt.G.Parvathi	Community Organizer	9493537050 Emp.Id.1002817031	Implementation of all Central & State Govt. Related Schemes for SHG Members	Recommended
22	Smt.G.Vijayanthi	Community Organizer	9493537043 Emp.Id.1002578332	Implementation of all Central & State Govt. Related Schemes for SHG Members	Recommended
23	Smt.Rathnamma	Community Organizer	Emp.Id.1000853608	Implementation of all Central & State Govt. Related Schemes for SHG Members	Recommended
24	K.Srinivasa Reddy	Data Entry Operator	9441790919 Emp.ID:	Total MEPMA Program Activities update in Web Portal & Other Official Works.	Recommended
25	Sri.J.Narayanaswamy	System Operator	9603314101 Emp.Id.1061381	Total Pension Related	Recommended
26	Sri K Ramnjineyulu	Watchman	9121420282 Emp.ID:1063528	He is sincere and hard working. He is working as Office Subordinate in Anantapuramu Municipal Corporation. He is attending his duties regularly and also always proactive and attends as and when the officers called on irrespective of timings	Recommended
27	Smt.Mariyamma	PH Worker (1st Circle)	9440732509 Emp.ID.1047114	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
28	Sri.Narayanaswamy	PH Worker (1st Circle)	9440732509 Emp.ID.1047110	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
29	Smt.Peddakka	PH Worker (2nd Circle)	9440732509 Emp.ID.1047226	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
30	Sri.Narayana	PH Worker (3rd Circle)	9440732509 Emp.ID.110856713	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
31	Sri.Pedda Onnurappa	PH Worker (3rd Circle)	9440732509 Emp.ID.110401438	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
32	Sri.Srinivasulu	PH Worker (4th Circle)	9440732509 Emp.ID.110541215	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
33	Sri.Aswartha	PH Worker (4th Circle)	9440732509 Emp.ID.110412542	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
34	Smt.Ademma	PH Worker (5th Circle)	9440732509 Emp.ID.110125363	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended
35	Smt.Thirupalamma	PH Worker (5th Circle)	9440732509 Emp.ID.	For their tremendous had work in sanitation activities. Keeping the city clean and tidy.	Recommended

అవార్డులకు ఎంపిక చేసిన సిబ్బంది జాబితా

అవార్డుకు ఎంపికైన మెప్మా సీవోలకు అందని సమాచారం

గ్రూపులో పెట్టాం అంటూ అధికారుల వింత ధోరణి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉత్తమ సేవలకు ఎంపికైన మెప్మాలోని కమ్యూనిటీ ఆర్గనైజర్లకు కనీస సమాచారం ఇవ్వలేదు. దీంతో అవార్డుకు ఎంపికైన వారు సమాచారం లేక గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డును తీసుకోలేకపోయారు. మెప్మా విభాగంలో ఉత్తమ సేవలకు ఎంపికైన వారికి కనీస సమాచారం కూడా సంబంధిత ఉన్నతాధికారులు ఇవ్వకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం నాడు ఉత్తమ సేవలకు ఎంపికైన కమ్యూనిటీ ఆర్గనైజర్‌లను అభినందించేందుకు కొందరు వచ్చారు. స్వీట్ ఇచ్చి అభినందిస్తుండగా అధికారులు ఎందుకు ఈ అభినందనలు అని అడగడంతో వచ్చిన వారు విస్తుపోయారు. రిపబ్లిక్ డే నాడు ఉత్తమ సేవలకు ఎంపికయ్యారని చెప్పగా ఆ విషయం తమకే తెలియదంటూ కొందరు సిబ్బంది తెలిపారు. రిపబ్లిక్ డే నాడు పెరేడ్ గ్రౌండ్లో విధులు నిర్వహిస్తున్న తమకు కనీస సమాచారం ఇచ్చి ఉంటే ఉత్తమ సేవల అవార్డు అందుకునేందుకు వెళ్లేవార మంటున్నారు. ఈ విషయంపై మెప్మా సెక్షన్ సూపరిండెంట్ ఖయ్యూం వాకబు చేయగా సంబంధిత ఉన్నతాధికారులు అవార్డుల విషయం గ్రూపులో పెట్టాం.. చూసుకోలేదా అనే సమాధానం విన్పించింది. అవార్డు విషయం కనీసం సహెూద్యోగులకు సమాచారం ఇచ్చే సాంప్రదాయం తీరిక సంబంధిత అధికారులకు లేకపోవడంపై మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో వివిధ విభాగాల పనితీరు అస్తవ్యస్తంగా ఉన్న విషయాన్ని అవార్డుల అంశం మరోసారి తేటతెల్లం చేసింది.



కలహాల కుంపటి..!

శింగనమల టిడిపి కలహాల కుంపటిలా మారింది. ఇక్కడ ప్రత్యర్థి పార్టీల నుంచి ఇబ్బందుల్లేవు. టిడిపి అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ఆ పార్టీ నేతల మధ్య కయ్యాలు నడుస్తున్నానే ఉన్నాయి. ఎమ్మెల్యే బండారు శ్రావణి, నియోజకవర్గంలోని ముఖ్య నేతల మధ్య ఈ కలహాలు తారా స్థాయిలో కన్పిస్తున్నాయి. రోజురోజుకు వివాదాలు ముదురుతుండడం ఆపార్టీకి కొత్త చిక్కులను తెస్తోంది.

◆ శింగనమల సైకిల్‌లో విభేదాలు

◆ ఎమ్మెల్యే శ్రావణి, నేతల మధ్య కుదరని సయోధ్య

◆ ఇరకాటంలో కార్యకర్తలు


ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బండారు శ్రావణిశ్రీ ఉన్న సమయంలోనే నేతల మధ్య పొసగలేదు. అప్పట్లో ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి ఆమెను తప్పించి టుమెన్ కమిటీని వేశారు. ఎన్నికల వరకు టుమెన్ కమిటీయే పార్టీ కార్యక్రమాలను నియోజకవర్గంలో చేపడుతూ వచ్చింది. ఎన్నికల సమయంలోనూ బండారు శ్రావణి అభ్యర్థిత్వాన్ని టుమెన్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ సమయంలో అధిష్టానం వీరి మధ్య సయోధ్యను కుదిర్చి ఎన్నికల్లో పనిచేసే విధంగా ప్రయత్నించింది. ఎన్నికల్లో బండారు శ్రావణి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గెలుపొందాక కూడా నియోజకవర్గంలో ముఖ్య నేతలతో సయోధ్య లేదు. పనులు జరిగే విషయంలో తరుచూ వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. వీటి నడుమ కొన్ని కార్యక్రమాలు కూడా ఎక్కడివక్కడే ఆగిపోయాయి. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో రేషన్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల మార్పులు జరిగాయి. ఇక్కడ కొన్ని మండలాల్లో ఈ మార్పులు కూడా చేయలేకపోయారు. పాత వారిని వద్దని, కొత్త వారిని నియమించే విషయంలో నేతల మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొనడంతో ఎక్కడివక్కడే ఆగిపోయాయి. అధికారం వస్తూనే తమకు ఈ బాధ్యతలు తీసుకోవచ్చునని ఆశించిన కార్యకర్తల ఆశలు నెరవేరలేదు. ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ఉంటుండటంతో అధికారం వచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని కొంత మంది టిడిపి కార్యకర్తలు బాహాటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సోషల్ మీడియాలో ప్రచారాలు

శింగనమల నియోజకవర్గం టిడిపికి సంబంధించి ప్రతి అంశం సోషల్ మీడియాలో హల్ చేసేస్తున్నాయి. నియోజకవర్గంలో ముఖ్య నేతలను కార్యకర్తలు ఎవరైనా కలిసేందుకు వెళ్తే మొబైల్ ఫోన్లను ముందస్తుగ బయట పెట్టి రావాలని ఆదేశిస్తున్నారు. ముఖ్య నేతలను కలిసేందుకు వెళ్తే మొబైల్ ఫోను గది బయట డిపాజిట్ చేసి వెళ్లి కలిసి పనులేమైనా ఉంటే చర్చించుకుని వచ్చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మట్టి, ఇసుక విషయంలోనూ పరస్పరం వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. ఒకరు తోలుకుంటే మరొకరికి నచ్చడం లేదు. పరస్పరం అడ్డుకునే ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఆడియో ఒకటి బయటకొచ్చింది. అదే విధంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి వ్యక్తిగత సహాయకుడి ఆడియో బయటకొచ్చింది. ఈ నేపథ్యంలో బండారు శ్రావణి ఒక ప్రకటన విడుదల చేయడం గమనార్హం. తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు కొంత మంది ప్రయత్నిస్తున్నారని చెబుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలా నియోజకవర్గంలో ముఖ్య నేతలు, ఎమ్మెల్యేకి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. వీరి పోరులో సామాన్య కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు నలిగిపోతున్నారు. తమ బాధలు, కష్టాలేవైనా ఉంటే ఎవరితో చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితుల్లోనున్నారు.

తెరుచుకోని సచివాలయం



సిబ్బంది రాకపోవడంతో మూత వేసిన సచివాలయం

ప్రజాశక్తి-యల్లనూరు

మండల కేంద్రంలోని సచివాలయం-2 సోమవారం మధ్యాహ్నం 12గంటలు అవుతున్నా తెరుచుకోలేదు. దీంతో సచివాలయనికి వచ్చిన రైతులు, ప్రజలు గంటల తరబడి సచివాలయ సిబ్బంది కోసం వేచి ఉన్నారు. సిబ్బంది ఎంతసేపటికి రాకపోవడంతో అసహనంతో వెనుదిరిగారు. ప్రతి సోమవారం సచివాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాల్సి ఉండగా సిబ్బంది రాకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి విధులకు సక్రమంగా హాజరు కాని సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాలువ వెడల్పుతోనే ఉపయోగం



హంద్రీనీవా చీఫ్ ఇంజినీర్ నాగరాజుకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

హంద్రీనీవాపై చంద్రబాబు హామీని నిలబెట్టుకోవాలి

404, 405 జీవోలను రద్దు చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులు పెంచి, కాలువ వెడల్పు పనులను చేపట్టడం ద్వారానే రాయలసీమ ప్రాంత రైతులకు ఉపయోగం కలుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలని, లైనింగ్ పనులు ఆపాలని, 404, 405 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం హంద్రీనీవా సుజల స్రవంతి సర్కిల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ ఆయకట్టు భూములకు సాగునీరు ఇచ్చేందుకు అవసరమైన కాలువల నిర్మాణానికి నిధులను రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని కోరారు. కరువు పీడిత ప్రాంతంగా ఉన్న రాయలసీమ పంటపొలాలకు నికర సాగుజలాలు తీసుకరావడానికి గతం నుంచి అనేక ప్రతిపాదనలు చేశారన్నారు. వ్యవసాయం కనీసంగా జీవించాలంటే సాగులోని 30 శాతం భూమికి కనీస సాగునీటి వనరులు కల్పించాల్సిన అవసరం ఉందని "జాతీయ ఇరిగేషన్ కమిషన్" 1972లో సూచించిందని తెలిపారు. 2004లో ఏర్పాటైన జయతి ఘోష్ కమిషన్, 2009లో స్వామినాథన్ ఫౌండేషన్ నివేదిక, 2012లో న్యూ ఢిల్లీ కమిటీ ఇచ్చిన నివేదికతో పాటు, రాష్ట్ర విభజన సందర్భంగా శ్రీకష్ణ కమిషన్ నివేదిక ఈ ప్రాంతాల అభివద్ధికి సాగునీటి అవసరాన్ని, అందుకు ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యల గురించి సిఫార్సు చేసారన్నారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80,000, అనంతపురం జిల్లాలో రెండు దశల కింద 3,45,000, కడప జిల్లాలో 37,500 చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రస్తుత కాలువ సామర్థ్యం అందుకు అనుగుణంగాలేదన్నారు. వరద కాలంలో ఎక్కువ నీటిని తీసుకోవడానికి వీలుగా పదివేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతామని 2019లో అనంతపురం జిల్లా పామిడి బహిరంగసభలో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేరకు నిధులు కేటాయించి కాలువ వెడల్పు చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ చేయడానికి 404, 405 జీవోలను విడుదల చేసి, ఇందుకు రూ.930 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం ద్వారా భవిష్యత్‌లో కాలువలు తవ్వడానికి ఆటంకం అవుతుందన్నారు. భూగర్భ జలాలు పెరగక బోర్ల మీద ఆధారపడి పంటలు వేస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కింద ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న 26 మండలాలలో ఉన్న అయకట్టుకు సాగునీరు ఇవ్వడానికి వీలుగా పంట కాలువలను తవ్వాలన్నారు. అనంతరం ఈ డిమాండ్లపై హంద్రీనీవా చీఫ్ ఇంజినీర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.రామిరెడ్డి, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, ఎం.బాలరంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు వై.వెంకటనారాయణ, మస్నీల రామాంజినేయులు, ముత్తుజా, రైతు సంఘం నాయకులు శివారెడ్డి, నగర నాయకులు వలి, ప్రకాష్ రెడ్డి, కుళ్లాయప్ప, చెన్నారెడ్డి, పోతులయ్య, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థి మరణించినా స్పందించరా..?

చరణ్ కుటుంబానికి న్యాయం చేయాలి - విద్యార్థి జెఏసి డిమాండ్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



కలెక్టరేట్ వద్ద విద్యార్థి జెఏసి నాయకులు

అనంతపురం నారాయణ బాలుర జూనియర్ కళాశాలలో ఫీజుల వేధింపులు తాళలేక విద్యార్థి మృతి చెందినా ప్రభుత్వం, అధికారులకు కనిపించలేదాని విద్యార్థి జెఏసి నాయకులు ప్రశ్నించారు. విద్యార్థి చరణ్ మృతికి కారణమైన నారాయణ విద్యా సంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతరు పరమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఎన్ఎస్‌యువై రాష్ట్ర కార్యదర్శి నరేష్, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పథ్వి, బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు హాజరై మాట్లాడుతూ నారాయణ కళాశాలలో విద్యార్థి చరణ్ మృతిపై సుమోటోగా స్వీకరించి యాజమాన్యంపై కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. విద్యార్థి మృతిచెంది మూడు రోజులు అవుతున్న నేటికీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించకపోవడం విచారకరం అన్నారు. విద్యార్థి మృతిపై అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లుకి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. జిల్లాలో నారాయణ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఒక విద్యా సంస్థ పేరుతో అనుమతి తీసుకుని ఇతర బ్రాంచ్‌లు నిర్వహిస్తున్నా విద్యా శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజుతో సంబంధం లేకుండా హాల్ టికెట్లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్, శంకర్, ప్రసాద్, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు హెచ్.వేమన్న, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేష్ పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు విడుదల

బుక్కరాయసముద్రం : కొండమీది వెంకట రమణ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 5 నుంచి, 12వ తేదీ వరకు జరగనున్నాయి. ఉత్సవాలను విజయవంతం చేసేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లక్ష్మీనారాయణ, కేశన్న, ఎస్.నారాయణ స్వామి, ధర్మకర్త నారాయణ స్వామి, రవీంద్ర, కరణం చంద్రకాంత్ స్వామి, ఆలయ అర్చకులు, కార్యనిర్వాణాధికారి సాకే రమేష్ బాబు పాల్గొన్నారు.

ఎరువుల పరిశీలన

ప్రజాశక్తి-యల్లనూరు

ఎడిసిసి సహకార సంఘ సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న ఎరువులను వ్యవసాయ శాఖ ఎడి చెంగల రాయుడు సోమవారం తనిఖీ చేశారు. జిప్సంతో పాటు పలు రకాల ఎరువులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం వ్యవసాయ గోడౌన్ ముందు స్థలాన్ని పరిశీలించి ఆ ప్రాంతంలోని కంపచెట్లు తొలగించలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వీరనారప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

విపత్తు సమయంలో స్పందించాలి

ప్రజాశక్తి -అనంతపురం


ఎక్కడైనా విపత్తు జరిగి ప్రజలు ఆపదలో ఉంటే వారికి సాయం అందించేలా విద్యార్థులు స్పందించాలని జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపల్ చెన్నారెడ్డి పిలుపునిచ్చారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో విపత్తు నిర్వహణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ స్పందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జెఎన్‌టియుఎ ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురం, శ్రీ సత్యసాయి శ్రీసేవా సంస్థ, ఆంధ్రప్రదేశ్‌తో కలిసి ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్ల కోసం విస్తత విపత్తు నిర్వహణ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో విపత్తుల సమయంలో సరైన ప్రతిస్పందన, తగిన సంసిద్ధత కోసం అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు సమాజంపై బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి శివ కుమార్, డా॥శారద, రాకేష్ తేజ్, డా॥ఆర్.రామచంద్రమూర్తి, ఎస్.నరసింహప్ప, శ్రీ సత్య సాయిశ్రీసేవా సంస్థ రాష్ట్ర విపత్తు నిర్వహణ ఇన్‌ఛార్జి రాజా పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చెన్నారెడ్డి

సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

31న అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ - కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్



వినతులను స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వివిధ సమస్యలపై ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మతో కలిసి 520 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మధ్యాహ్నం రెండు గంటల్లోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఒ అశోక్ కుమార్‌తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

31న అనంత హార్టికల్చర్ కాంక్లేవ్

ఈనెల 31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్‌ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. హార్టికల్చర్ డిడి, ఏపీఎంఐపి పీడీలు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణ కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను తయారు చేయాలన్నారు. ఉత్పత్తిదారులు, కొనుగోలుదారులు, ఎగుమతి దారులు, ప్రొగ్రెసివ్ ఫార్మర్స్, ఎఫ్‌పిఒలు, యూనివర్సిటీల నుంచి శాస్త్రవేత్తలు, అనుబంధ విభాగాల నిష్ణాతులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.

14 నుంచి అనంత బాలోత్సవాలు

ప్రజాశక్తి-గుత్తి

ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో అనంతపురంలో జరిగే అనంత బాలోత్సవాల్లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, ఐద్వా మండల కార్యదర్శి ఎన్.రేణుక కోరారు. పట్టణంలోని పాఠశాలల్లో సోమవారం ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో అనంత బాలోత్సవాల బ్రోచర్లను విడుదల చేశారు. వివేకానంద పాఠశాల కోఆర్డినేట్ జి.విశాలాక్షి, మహర్షి దయానంద గురుకులం, శ్రీరామానుజన్, శ్రీసాయి ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్లు విద్య, జయరామ్, జయరంగారెడ్డి, కాంతరెడ్డిలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రేవతి, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, పాల్గొన్నారు.

అహుడా అభివృద్ధికి సంపూర్ణ సహకారం



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వరుణ్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్‌కు సంపూర్ణ సహకారం అందిస్తానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ భరోసా ఇచ్చారని అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్ తెలిపారు. వరుణ్ సోమవారం మంగళగిరిలో మంత్రి నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అహుడా అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. వేగవంతమైన అభివృద్ధికి అవకాశం ఉన్న వివిధ ప్రణాళికలను వరుణ్ మంత్రికి వివరించారు. వారు వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

బాలయ్యకు పద్మభూషణ్ పురస్కారంపై సంబరాలు

ప్రజాశక్తి-రాయదుర్గం

కేంద్ర ప్రభుత్వం సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడం పట్ల సోమవారం పట్టణంలో బాలయ్య అభిమానులు సంబరాలు చేసుకున్నారు. వినాయక కూడలిలో బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. బాలయ్యను గుర్తించి పద్మభూషణ్ ఇవ్వడం అభినందనీయం అన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో బుక్‌లెట్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుత్తి

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో రూపొందించిన బుక్‌లెట్లను సోమవారం మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహిళాభివృద్ధి, జీవనోపాధుల ఆదాయం పెంపుదల, మహిళా సమాఖ్యల ద్వారా ఆర్థిక, సామాజిక భద్రతకు సోపానం అనే మార్గదర్శకాలను తెలియజేసే బుక్‌లెట్లను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సిఎంఎం శ్రీనివాస్ రెడ్డి, సిఓలు చంద్రశేఖర్, సురేఖ పాల్గొన్నారు.

యువగళంతోనే అధికారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

వైసీపీ ప్రభుత్వంలో జగన్ అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారానే 2024లో టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. యువగళం పాదయాత్రకు రెండేళ్ల పూర్తయిన సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలతో కలిసి ఎమ్మెల్యే భారీ స్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పటి ప్రభుత్వం యువగళంకు ఎన్నిక అడ్డంకులు సృష్టించిన లోకేష్ ధైర్యంగా ఎదుర్కొని కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, ప్రభుత్వాసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

విద్యుత్‌శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, స్టోర్ హమాలీస్, పీస్ట్, నాన్ రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మధు, మహబూబ్‌బాషాలు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ టెక్నికల్ డిఈ ప్రసాద్‌ను సిఐటియు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ నాన్ రెగ్యులర్ ఉద్యోగ కార్మికులకు టిడిపి కూటమి ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని, వారికి తగిన పిఆర్‌సి అందిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యుత్ శాఖ మంత్రికి, ట్రాన్స్‌కో, జెన్‌కో, సిఎండీలకు, ఇపిడిసిఎల్, సిపిడిసిఎల్, ఎస్పిడిసిఎల్, సిఎండీలకు అనేక సార్లు సమస్యలు విన్నవించామన్నారు. అధికారుల పరిధిలో ఉన్న తక్షణ సమస్యలు కూడా ఇప్పటి వరకు పరిష్కారం చేయకుండా ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. మరోవైపు అనేక రంగాలలో మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్స్, స్టోర్ హామాలీలకు ఉపాధి ప్రమాదంలో పడే విధానాలు తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ నేపధ్యంలో ఫిబ్రవరి 6వ తేదీన జరిగే మంత్రిమండలి సమావేశంలో చర్చించి డిమాండ్‌లు పరిష్కరించాలన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 2022 పిఆర్‌సి, పెండింగ్‌లో ఉన్న ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. రెగ్యులర్‌గా ఇవ్వాల్సిన పెయిడ్ హాలిడేస్, పిఎఫ్ బకాయిలు ఇవ్వాలన్నారు. 2018లో తీసుకున్న షిఫ్ట్ ఆపరేటర్లకు, వాచ్‌మెన్‌లుగా ఉన్న వారిని షిఫ్ట్ ఆపరేటర్‌లుగా ఉద్యోగోన్నతి పొందిన వారికి పాత వారితో సమానంగా వేతనం ఇవ్వాలన్నారు. బకాయి చెల్లించి, ప్రతి సబ్‌స్టేషన్‌లో నైట్ వాచ్‌మెన్‌లను నియమించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ఐటిఐ విద్యార్హత ఉన్న అందరికీ స్కిల్ వేతనాలు ఇవ్వాలన్నారు. పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలని, కార్మికునికి అన్‌లిమిటెడ్ హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. స్టోర్ హమాలీలకు రేట్లు పెంచాలన్నారు. ఓపెన్ టెండర్ల విధానం రద్దు చేసి పని చేస్తున్న కార్మికులకే ఉపాధి కల్పించాలన్నారు. పీస్ రేటు కార్మికులు బిల్ కలెక్టర్స్, మీటరీడర్స్, ఎసిపిఎం కార్మికులను, జెన్కోలో పని చేస్తున్న పీస్ రేటు కార్మికులకు కనీస వేతనాలు అమలు చెయ్యాలన్నారు.



వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

పంట రుణాల కోసం వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అన్ని పంటలకు పెరిగిన ఉత్పత్తి ఖర్చులు రీత్యా 30 శాతం పైగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగు పెట్టుబడులు పెరిగాయన్నారు. ఈ నేపథ్యంలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచకపోవడం వల్ల రైతులు ప్రయివేటు అప్పుల కు వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు పెంచి ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు పేద రైతులకు పంట రుణాలు ఇవ్వాలన్నారు. సహకార సంఘాలు డిసిసిబి బ్రాంచీలు జాతీయ బ్యాంకుల వద్ద స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పంట రుణాల మంజూరు సమయంలో వస్తున్న సమస్యల పరిష్కారానికి రైతు సంఘాలు, బాంకర్లతో సంయుక్త సమావేశాలు నిర్వహించాలన్నారు. పంట రుణాలు వడ్డీ కట్టించుకొని రెన్యువల్ చేయాలని అన్ని బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. పంట రుణాలు మార్టిగేజ్ లేకుండా రూ.5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకట కొండ, సంజీవరెడ్డి, ఈరప్ప, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మహమ్మద్ జైద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రభుత్వ ఖాజీగా మహమ్మద్ జైద్

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

ప్రభుత్వ ఖాజీగా నియమితులైన మహమ్మద్ జైద్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నియామక పత్రాలు అందజేశారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ముస్లిం మతపెద్దలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం అర్హులైన ఇమామ్‌లను ఖాజీలుగా నియమిస్తుందన్నారు. హామీలన్నీ నెరవేస్తుందని, వారి సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందన్నారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తూ అండగా ఉంటుందన్నారు. పట్టణంలోని ముస్లింలకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్యచౌదరి, తాజ్ బాబా, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

పట్టణంలోని కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ.కాం సెకండ్, ఫోర్త్ సెమిస్టర్లకు కంప్యూటర్ అప్లికేషన్స్ బోధించడానికి గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రఘురామ్మూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎం.ఎస్సీ, ఎంసిఎ, ఎం.టెక్ కంప్యూటర్స్‌లో 55 శాతం మార్కు లు వచ్చినవారు, ఆయా సబ్జెక్టుల్లో ఎస్ఈటి, ఎన్ఈటి క్వాలిఫైడ్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు అర్హత ధ్రువీకరణ పత్రాలతో 29వ తేదీఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావాలన్నారు.

జనసేన కార్యకర్తలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ధర్మవరం పట్టణానికి చెందిన ఈరన్న, రాయదుర్గంకు చెందిన కళాధర్ ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. వారు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న విషయాన్ని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి.వరుణ్ రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సోమవారం మంగళగిరిలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో టిసి.వరుణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి సమక్షంలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు రూ. 5 లక్షల విలువచేసే చెక్‌లను అందజేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మృతి చెందితే వారి కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు.

అనంత బాలోత్సవాలకు విరాళం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురంలో నిర్వహించే బాలోత్సవాలకు సోమవారం ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి రూ. 10,116లను కార్యనిర్వాహకులు సావిత్రి, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్యకు అందజేశారు. రమణారెడ్డి మాట్లాడుతూ బాల, బాలికల ను ప్రోత్సహించేం దుకు నిర్వహిస్తున్న బాలోత్సవాలకు ఈ విరాళం అందజేశానన్నారు.


విరాళం అందజేస్తున్న ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి

ప్రజారోగ్యాన్ని కాపాడండి : సిపిఎం

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచి ప్రజారోగ్యాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ పట్టణ పరిధికి అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్య లేదన్నారు. గతంలో క్లాప్ ఆటోల ద్వారా పారిశుధ్య కార్మికులు ఇంటింటికీ వచ్చి చెత్తను సేకరించేవార న్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్లాప్ ఆటోలను రద్దు చేయడం, కార్మికుల సంఖ్యను పెంచకపోవడంతో పట్టణంలోని చాలా కాలనీల్లో ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోయి ప్రజలు అనారో గ్యానికి గురవుతున్నారన్నారు. మున్సిపల్ అధికారు లు వెంటనే కాలనీల్లో చెత్తను తొలగించాలని, లేనిచో పట్టణ ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమా లు చేపడతామన్నారు. అనంతరం మున్సిపల్ కమిష నర్ నయీమ్ అహ్మద్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, సురేంద్ర, రంగమ్మ, సభ్యులు అబ్దుల్లా, షాషా, సూరి, రాము, ఓబులేసు, నాగార్జున, దాసరి శివయ్య, ఈరన్న, రాజు, నాగరాజు, రియాజ్, బాషా పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతి ఇస్తున్న సిపిఎం నాయకులు

రైతుల సమస్యలపై అలసత్వం వద్దు : ఆర్డీవో

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రైతుల సమస్యలపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో వసంతబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు అనేక రెవెన్యూ సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకొచ్చారు. దొడగట్ట గ్రామానికి చెందిన రైతులు పొలం వెళ్లే రస్తా విషయంలో వివాదం చోటుచేసుకుందని పరిష్కరించాలని కోరారు. రైతుల ఇబ్బందులు దృష్ట్యా పరిసర పొలాలను తక్షణమే సర్వే చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో తహశీల్దార్ భాస్కర్‌బాబు, సర్వేయర్ ప్రభాకర్‌లను ఆదేశించారు. రైతులకు న్యాయపరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న దొడగట్ట గ్రామ రైతులు

కుష్టు రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

కుష్టు రహిత సమాజమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైద్యాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నెల వారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఎన్‌పిడి, రాష్ట్రీయ బాల స్వస్థ్య, కుష్టు వ్యాధి నిర్ధారిత సర్వేలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య డేటాను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సిబ్బంది రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి రాజేష్‌కుమార్

శ్రీవాణి విద్యాసంస్థలో అలరించిన గానకచేరి

ప్రజాశక్తి-తాడిపత్రి

పట్టణంలోని శ్రీవాణి విద్యాసంస్థలో సోమవారం నిర్వహించిన 'ఘంటసాల స్వరార్చన' కార్యక్రమం సంగీతప్రియులు, శ్రీవాణి విద్యాసంస్థల విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అలరించింది. ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ అవార్డు గ్రహీత, సినీ గాయకుడు చంద్రతేజ బృందం ఏర్పాటు చేసిన ఘంటసాల స్వరార్చన కార్యక్రమం సభికులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా విద్యార్థుల త్రివిధ దళాల పరేడ్ నిర్వహణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యాసంస్థల అధినేత గంగాధర్, కరస్పాండెంట్ కార్తీక్, చైర్మన్ జెసిపిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. అలాగే క్రీడలు, సామాజిక స్పృహ వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాలని సూచించారు.



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, గాయకుడు చంద్ర తేజ, తదితరులు

'నారాయణ' యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నారాయణ కాలేజీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు నందు, హారున్‌రషీద్, ఎఐఎస్ఎఫ్ నియోజవర్గ కన్వీనర్ భీమేష్ మాట్లాడుతూ యాజమాన్యం ఫీజుల కోసం వేధింపులకు గురిచేయడం తోనే ఇటీవల అనంతపురంలో ఓ విద్యార్థి కళాశాల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఇంటర్ బోర్డు కమిషనర్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఇంటర్ బోర్డు పూర్తిగా కార్పొరేట్ కళాశాలలకు అమ్ముడుబోయిందని విమర్శించారు. ఇకనైనా వారు స్పందించి ఈ ఘటనకు కారకులైన నారాయణ కళాశాలల క్యాంపస్‌లను సీజ్ చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, మనోజ్, అనిల్, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎర్రిస్వామి, వంశీ, శివ, సాయి, పిఎస్‌యు నాయకులు సాయికిరణ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


నారాయణ కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలు

దళిత విద్యార్థులకు విద్యను దూరం చేయొద్దు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ఐదంచెల విద్యా విధానం పేరుతో దళిత విద్యార్థులకు విద్యను దూరం చేయవద్దని కోరుతూ సోమవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్నకు వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు మాట్లాడుతూ నగరంలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న మహాత్మ గాంధీ పాఠశాలలో పదో తరగతి వరకూ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ రెగ్యులర్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు ముత్తు రాజు, ఎర్రిస్వామి, ఆది, శ్రీనివాస్ మూర్తి, ఆనంద్, సరస్వతి, అంబేద్కర్‌నగర్ వాసులు పాల్గొన్నారు.


అసిస్టెంట్ కలెక్టర్ వినూత్నకు వినతి ఇస్తున్న సిఐటియు నేతలు


జెవివి క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మూఢ నమ్మకాలు సమాజానికి చేటు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

మూఢ నమ్మకాలు సమాజానికి చేటు అని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జెవివి ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన పెంచడంతో పాటు మూఢ నమ్మకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో సైన్స్ వల్ల కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కొందరు స్వార్థపరులు నిరక్షరాస్యులు, ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని మోసం చేస్తున్నారన్నారు. కావున ప్రజలు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని సమాజ సేవ కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, జెవివి జిల్లా కన్వీనర్ చిత్తప్ప, మల్లన్న, హరినాథ్, రాఘవేంద్ర, మహేందర్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో పెరిగిన అరాచకాలు : మేయర్

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలో కూటమి 8 నెలల పాలనలో దాడులు, కబ్జాలు నిత్యకృత్యమయ్యాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని జిల్లా వైసిపీ కార్యాలయంలో సోమవారం ఆయన పార్టీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, నగర విభాగం అధ్యక్షులు మన్సూర్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ కూటమి పాలనలో గతంలో ఎన్నడూ లేని రీతిలో దాడులు, కక్షలు, కక్ష సాధింపు చర్యలు ఎక్కువ అయ్యాయన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో నగరంలో శాంతియుత పాలన, ప్రశాంతత నెలకొని ఉండేదన్నారు. కూటమి పాలనలో దౌర్జన్యాలు, కబ్జాలు,సెటిల్ మెంట్లు జరుగుతున్నా పోలీసులు, ఉన్నతాధికారులు మౌనం వహించడం ఏంటని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన తాము వీటిపై ప్రశ్నిస్తామని, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బాధ్యతగా వ్యవహరించి ఆగడాలు చేస్తున్న వారి అనుచరులను కట్టడి చేయాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, రహంతుల్లా, షరీఫ్, కుళ్లాయిస్వామి, కాకర్ల శీన, ఇషాక్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ వసీం

బొలికొండ ఆలయ ఈవోగా రామాంజినేయులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని తొండపాడు గ్రామంలో వెలిసిన బొలికొండ రంగనాథస్వామి ఆలయ కార్య నిర్వ హణ అధికారి(ఈవో)గా సి.రామాంజనేయులు సోమవా రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఈవో కురుబ నాగేంద్రుడు 3 నెలలు సెలవులో వెళ్లారు. ఫిబ్రవరి 6 నుంచి 14వ తేదీ వరకూ బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపధ్యంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు తాడిపత్రి గ్రూప్ టెంపుల్ కార్యనిర్వహణ అధికారిగా పని చేస్తున్న సి.రామాంజనేయులును నియమించారు. నూతన ఈవోను ఆలయ సిబ్బంది రామకృష్ణ, బాలమోహన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.


బాధ్యతలు చేపట్టిన ఈవో రామాంజనేయులు

వీవోఏల నిరసన

బొమ్మనహాల్ : మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి సంస్థలో పని చేస్తున్న వీవోఏలు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వీవోఏ యూనియన్ లీడర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ బకాయి గౌరవేతనాలు, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పనిభారం తగ్గించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ మునివేలుకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఓబులేసు, వీవోఏల తాలూకా అధ్యక్షుడు శ్రీనివాసులు, భాస్కర్, వరలక్ష్మి, వీవోఏలు పాల్గొన్నారు.

కందికాపులలో ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని కందికాపుల గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఎపిఒ నరేంద్ర పరిశీలించారు. ఆయన కూలీలతో మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పిన ప్రకారం పనులు చేస్తే రోజుకు దాదాపు రూ. 300 వరకూ కూలి వస్తుందని తెలిపారు. వీరి వెంట టెక్నికల్ అసిస్టెంట్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

బంగారం చోరీ

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

నగరంలోని తపోవనం వద్ద ఓ మహిళ నుంచి బంగారు కాజేసిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 4వ పట్టణ సిఐ కనుమూరి సాయినాథ్ తెలిపిన వివరాల మేరకు.. సోమవారం ఉదయం తపోవనానికి చెందిన నూర్జహాన్ తన వద్ద ఉన్న 11 తులాల బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టడానికి బయలుదేరింది. ఇదే సమయంలో గుర్తు తెలియని యువకుడు తన బ్యాగును లాక్కెళ్లాడు. విషయం తెలుసుకున్న అనంతపురం డీఎస్పీ శ్రీనివాస రావు, 4వ పట్టణ సిఐ కనుమూరి సాయినాథ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అన్ని రకాలుగా దర్యాప్తు చేశామని బాధిత మహిళ ఒక్కసారి ఒక్కో రకంగా చెప్పుండటంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అనుమానంతో ఒక యువకున్ని చూపించిందని, సదరు యువకుడిని విచారిస్తుండగా ఇలాగే ఉంటాడని చెప్పడంతో ఆ యువకున్ని అన్ని రకాలుగా విచారించి కాదని తేలడంతో వదిలేశామన్నారు. సమీప ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ద్వారా అణువణువు పరిశీలించినా ఎక్కడా అనుమానాస్పద దృశ్యాలు నమోదు కాలేదన్నారు. మహిళ బంగారం తాకట్టు పెట్టి ఎవరికి డబ్బు ఇవ్వాలన్న విషయంలో కూడా పొంతన లేని సమాధానాలు చెప్తోందని తెలిపారు. కేసు నమోదు చేసుకున్నామని, పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని సిఐ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE : ANANTHAPURAMU
GUARDIAN O.P.No.01/2025
O.S.No.136/2024

Between:
Shaik Shakila Banu, W/o.Late S.Md.Maqbul Hussain, Aged 23 Yrs, Home Maker, Residing at D.No.12/98, Satyanarayanapeta, Guntakal Town & Mandal. ...Petitioner
Vs
Nil ...Respondents

GENERAL NOTICE TO PUBLIC

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడము ఏమనగా, పిటీషనర్ తన మైనర్ కూతురికి సంరక్షకురాలిగా నియమించాలని మరియు పిటీషన్ షెడ్యూల్ ఆస్తులలో మైనర్ వాటా 34/48 యొక్క ఆస్తిని ఎవరైనా వ్యక్తికి లేదా వ్యక్తులకు విక్రయించడానికి మరియు అవసరమైన వాటిని అమలు చేయడానికి పిటీషనర్‌ను అనుమతించమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. పిటీషనర్ తన మైనర్ కూతురు యొక్క విద్యా ఖర్చులు మరియు వైద్య ఖర్చులు తీర్చడానికి తగిన ఆదాయ వనరులు లేనందున, మైనర్ యొక్క భవిష్యత్తు అవసరాల కోసం మరియు విద్యా మరియు వైద్య ఖర్చుల కొరకు గౌరవనీయులైన కోర్టు వారి అనుమతితో పిటీషన్ షెడ్యూల్ ఆస్తులలో మైనర్ యొక్క 34/48 వాటాను విక్రయించుటకు కోర్టు ముందస్తు అనుమతి కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీలో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేది.03-02-2025న ఉదయం 10.30 గంటలకు స్వతహగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు హాజరై తెలుపుకొనవలెను.

షెడ్యూలు

ఐటం నెం.1 :
అనంతపురం రి.డి. గుంతకల్లు సబ్ డివిజన్‌కు చేరిన, గుంతకల్లు మండలము, తిమ్మనచర్ల గ్రామ పాలెము వివరము.
బాబు సర్వేనెంబరు
సర్కారు పుంజి 346-బి2 2 ఎకరాల 46 సెంట్లలో గుంతకల్లు మున్సిపల్ పక్కీరప్ప కాలనీకి తూర్పు దిశన గల రెసిడెన్షియల్ ఏరియాలో సిద్దేశ్వర నగర్‌కు సమీపంలో కొత్తవార్డు 11, ప్రస్తుతం వార్డు 13, డోర్‌నెం.165-ఆర్-20కి సమీపమున గల ప్లాట్ నెం.40 కి హద్దులు
తూర్పు : రోడ్డు. **పడమర:** ప్లాట్ నెం.41 స్థలం. **ఉత్తరము** : 20 అడుగుల రోడ్డు. **దక్షిణం** : ప్లాట్ నెం.39 స్థలం. ఈ మధ్య గల స్థలం కొలతలు.
తూర్పు - పడమర : 20 అడుగులు. **ఉత్తరం - దక్షిణం** : 50 అడుగులు. **వైశాల్యం** : 111.11 చదరపు గజములు

ఐటం నెం.2
అనంతపురం రి.డి. గుంతకల్లు సబ్ డివిజన్‌కు చేరిన, గుంతకల్లు మండలము, తిమ్మనచర్ల గ్రామ పాలెము వివరము.
బాబు సర్వే నెంబరు
సర్కారుపుంజి 346-బి2 2ఎకరాల 46 సెంట్లలో గుంతకల్లు మున్సిపల్ పక్కీరప్ప కాలనీకి తూర్పు దిశన గల రెసిడెన్షియల్ ఏరియాలో సిద్దేశ్వర నగర్‌కు సమీపంలో కొత్త వార్డు 11, ప్రస్తుతం వార్డు 13, డోర్‌నెం.165-ఆర్-20 కి సమీపమున గల ప్లాట్ నెం.46 కి హద్దులు
తూర్పు : ప్లాట్ నెం.47 స్థలం. **పడమర** : రామాంజనేయులు భూమి. **ఉత్తరము** : ప్లాట్ నెం.57 58 స్థలం. **దక్షిణం:** 20 అడుగుల రోడ్డు ఈ మధ్య గల స్థలం కొలతలు.
తూర్పు - పడమర : 25.8 అడుగులు
ఉత్తరం - దక్షిణం : 50 అడుగులు
వైశాల్యం : 143.33 చదరపు గజములు

ఐటం నెం.3
అనంతపురము రి.డి. గుంతకల్లు సబ్ డివిజన్‌కు చేరిన, గుంతకల్లు గ్రామ పాలెములో గుంతకల్లు మున్సిపల్ రెసిడెన్షియల్ ఏరియాలో నా స్వాధీనములో గల గుంతకల్లు మున్సిపల్ కొత్త వార్డు 5, ప్రస్తుతం వార్డు 7, డోర్‌నెం.31కు సమీపమున గల స్థలం వివరము.
బాబు సర్వే నెంబరు
సర్కారు పుంజి 346-ఎ2బి ఈ పైకి ఎల్.పి. నెంబరు 129/90లో ప్లాటు నెంబరు 4ఎ గల స్థలం కొలతలు
తూర్పు - పడమర: 20 అడుగులు లేక 6.096 మీటర్లు, **ఉత్తరం - దక్షిణం** : 55 అడుగులు లేక 16.775 మీటర్లు. **వైశాల్యం** : 122.22 చదరపు గజములు లేక 102.006 చ.మీ విస్తీర్ణము గల స్థలమునకు హద్దులు.
తూర్పు : ప్లాట్‌నెం.4బి స్థలము, **పడమర** : ప్లాట్ నెం.3 బి స్థలము. **ఉత్తరం:** 33 అడుగుల రోడ్డు. **దక్షిణం:** కె.సోమనాథ రెడ్డి గారి స్థలము పై చెక్కుబందులకు లోనైన పైకసిన విస్తీర్ణము
వాయిదా తేది: 03-02-2025

By order of the Court
P.VENKATA NAIDU,
Advocate for Petitioner
Guntakal. Cell:7780432231.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE. TADPATRI.
O.S. No:110/2024

Between:-
B.Chenna Reddy@ B.Pedda Chenna Reddy. S/o B.Chinna Chenna Reddy. Age 75 years. Nayakunipalli village. Putlur Mandal, Anantapuram dist.. **...Plaintiff**
And
V.Lakshmi Narasaiah, S/o.Vaddi Narasimhulu, Age 59 years. D.No-3/268, Near Sree Athmaramaswamy Temple. Putlur Road, Tadipatri town, Anantapuram dist. **....Defendant**
To
V.Lakshmi Narasaiah, S/o.Vaddi Narasimhulu, D.No-3/268, Near Sree Athmaramaswamy Temple. Putlur Road, Tadipatri town, Anantapuram dist.

ప్రతివాదికి దావా సమను

పై దావాలో వాది తన దావా మొత్తం రాబట్టుకొనుటకు ఈ దావా దాఖలు చేసియున్నాడు. ఈ దావా మీ హాజరు నిమిత్తం 14/02/2025 నాడు గౌరవ కోర్టువారు వాయిదా వేసినారు. సదరు దావాలో మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్న యెడల మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట 14/02/2025వ తేది నాడు ఉదయం 10:30 గంటలకు హాజరు అయి మీ అభ్యంతరాలు తెలుపుకొనవచ్చును. అట్లు లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
R.C.RAJANIKANTH REDDY,
Advocate, Tadipatri.
Mobile No.7989610291

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE. TADPATRI.
I.A. No:349/2024 in O.S. No:110/2024

Between:-
B.Chenna Reddy@ B.Pedda Chenna Reddy. S/o B.Chinna Chenna Reddy. Age 75 years. Nayakunipalli village. Putlur Mandal, Anantapuram dist.. **...Petitioner/Plaintiff**
And
V.Lakshmi Narasaiah, S/o.Vaddi Narasimhulu, Age 59 years. D.No-3/268, Near Sree Athmaramaswamy Temple. Putlur Road, Tadipatri town, Anantapuram dist. **...Respondent/Defendant**
To
V.Lakshmi Narasaiah, S/o.Vaddi Narasimhulu, D.No-3/268, Near Sree Athmaramaswamy Temple. Putlur Road, Tadipatri town, Anantapuram dist.

Notice to Respondent U/Order XXX VIII Rule 5 of C.P.C

పై దావాలో అర్జీదారుడు/వాది తన దావా మొత్తం రాబట్టుకొనుటకు మీ స్వాదిన హక్కు అనుభవంలో ఉన్న క్రింద కనపరిచన షెడ్యూల్ దాఖలా ఆస్తిని జప్తుకోరి పై అర్జీ దాఖలు చేసియున్నాడు.సదరు అర్జీ మీ హాజరు నిమిత్తం 14/02/2025 నాడు గౌరవ కోర్టువారు వాయిదా వేసినారు. సదరు అర్జీలో మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్న యెడల మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట 14/02/2025వ తేది నాడు ఉదయం 10:30 గంటలకు హాజరు అయి మీ అభ్యంతరాలు తెలుపుకొనవచ్చును. అట్లు లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

SCHEDULE

House new D.No-3/268 as old D.No-3/217 is situated in Sy.No-551 within the R.D. of Anantapuram S.R.D of Tadipatri and forming part of 3rd Ward. Tadipatri Municipality in Reddivaripalem street.
Boundories:-
East: Madineni Sankara Naidu and Polisetti Subbarayudu House and site
West: Public Rasta
North: Gaddam Narasa Ramaiah. Lingampalli Jayamma House
South: Polisetti Anjaneyulu and Veeranjaneyulu House
Measurements;
East to West: 50 feet or 15.25 meters with right of 1/2 share towards east wall
North to South: 24 1/2 feet or 7.47 meters with right of 1/2 share towards both side walls
Measurements of House;
East to West: 45 feet or 13.72 meters
North to South: 23 feet or 7.01 meters
Measurements of Upstair
East to West: 32 feet or 9.76 meters
North to South: 23 feet or 7.01 meters
Petitioner value Rs.5.00.000/-
1/2 Shore of this Sehedu1e property

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
R.C.RAJANIKANTH REDDY,
Advocate, Tadipatri.
Mobile No.7989610291

ప్రజాశక్తి
www.prajasakti.com

రోడ్డు భద్రత నిబంధనలు పాటిద్దాం : ఎస్పీ, జెసి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారిద్దామని ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ శర్మ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా దినోత్సవాల సందర్భంగా సోమవారం వాకథాన్ కార్యక్రమాన్ని రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు నేతత్వంలో సోమవారం నిర్వహించారు. నగరంలోని కెఎస్ఆర్ కాలేజ్ నుంచి టవర్ క్లాక్ వరకు కొనసాగింది. టవర్ క్లాక్ వద్ద చేరుకున్న తర్వాత, వాకథాన్ లో పాల్గొన్నవారు మానవ హారం ఏర్పాటు చేసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. డిటిసి వీర్రాజు మాట్లాడుతూ వాకథాన్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు బి.సురేష్ నాయుడు, ఎస్.రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు డి.శ్రీనివాసులు, వై.సునీత, డి.మనోహర్ రెడ్డి, జె.శ్రీనివాసులు, సి.రఘునాథ్, సి.లహరి, పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న అధికారులు

'పది' విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం

ఎస్‌టియు రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను సోమవారం దాతలు నవయుగ లాడ్జి నారాయణరెడ్డి, పారీవేర్ యజమాని శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో ఆత్మకూరు మండలంలోని బి.యాలేరు హైస్కూల్‌లో ఎస్‌టియు ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, హెచ్‌ఎం నరహరి, గణిత ఉపాధ్యాయు రాలు హేమలత మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి మార్కు లతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎస్‌టియు ఉపాధ్యాయ సమస్యలపైనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టియు మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన ఎస్‌టియు నాయకులు

ఆర్ఈఎఫ్ రాష్ట్ర కన్వీనర్‌గా నారాయణ నాయక్

ప్రజాశక్తి-అనంతపురం

రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఆర్ఈఎఫ్) రాష్ట్ర కన్వీనర్‌గా ఆర్.నారాయణనాయక్‌ను నియమించినట్లు సోమవారం రాష్ట్ర అడహాక్ కమిటీ ఆర్‌పిఎస్, ఆర్ఈఎఫ్ వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు ప్రకటించారు. ఆర్ఈఎఫ్ బలోపేతం, ఉద్యోగుల సమస్యలు, హక్కులు, ఉన్నత ఉద్యోగాలు, జిల్లా అధికారుల నియామకాల్లో రిజర్వేషన్ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేం దుకు బలమైన వేదిక అవసరం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగులను ఒకే తాటిపైకి తీసుకొచ్చే కార్యక్రమంలో భాగంగానే నూతన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. కోకన్వీనర్లుగా ఎం.చిట్టయ్య(వైజాగ్), టి.హరికృష్ణ (విజయవాడ), డి.ఆంజనేయులు(కడప), ఎం.లక్ష్మణ్ (కర్నూలు), డా.జి.సతీష్‌కుమార్, ఎం.శ్రీరాములు, రాజశేఖర్, మర్రిస్వామి (అనంతపురం), చింతన్న(ఎస్‌కెయు), పామన్నయాదవ్(నంద్యాల)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం, ప్రతి జిల్లాలో రిజర్వేషన్ ఉద్యోగుల కమీటీల ఏర్పాటు కోసం వీరు కృషి చేస్తారన్నారు. సమావేశంలో ఆర్‌పిఎస్, ఆర్ఈఎఫ్ ముఖ్య నేతలు పాల్గున్నారు.


సమావేశమైన ఆర్ఈఎఫ్ నాయకులు


అరకటివేమలలో పంటకోత ప్రయోగాలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి-ఉరవకొండ

విడపనకల్లు మండలంలోని మాలాపురం గ్రామంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి పర్వతప్ప పర్యవేక్షణలో డివైఎస్‌ఓ సాంబశివుడు, వ్యవసాయ అధికారులు రైతు ఎం.రామాంజనేయులు పొలంలో సాగు చేసిన శనగ పంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. మండలంలో ఎకరాకు 3 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఓ రాఘవేంద్ర, విఆర్ఓ నూర్ ముహమ్మద్, విఎఎ యోగానంద, రైతులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని అరకటివేముల గ్రామంలో రైతు పి.వెంకటరమణ పొలంలో సాగుచేసిన పప్పు శనగ పంటలో సోమవారం ఏవో కాత్యాయిని ఆధ్వర్యంలో ఎఇఓ హరి పంటకోత ప్రయోగం నిర్వహించారు. కార్యక్రమంలో విహెచ్ఎ ఆదినారాయణ, విఆర్ఎ మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌కు అవార్డు

ప్రజాశక్తి-శింగనమల

మండలంలోని రోటరీపురం వద్ద ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.చిన్న పుల్లయ్య 'నేషనల్ ప్రేరణ డూట్ అవార్డు(2024-25)' అవార్డుకు ఎంపికయ్యారు. 'కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్', రక్తదాన శిబిరాల నిర్వహణ, విద్యార్థుల్లో సేవానిరతి, నైతిక విలువలతో పాటు సమాజంలో బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడం, తదితర సేవలకు గానూ ఈ అవార్డును ప్రదానం చేస్తారు. చిన్న పుల్లయ్యకు ఫిబ్రవరి 3వ తేదీ బీహార్‌లో 'పేస్ ఆఫ్ ఫ్యూచర్ ఇండియా' వారు నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేస్తారన్నారు. చిన్నపుల్లయ్యను కళాశాల యాజమాన్యం అభినందించింది.


ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.చిన్న పుల్లయ్య

విజయ సాయికుమార్‌కు రాయల్ ఇన్‌స్పైర్ ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

30 ఏళ్లుగా సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నగరంలోని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయికుమార్ సోమవారం కర్నాటకలోని మైసూర్ మహారాజా ప్యాలెస్‌లో మైసూర్ మహారాజా ఎదువీర కృష్ణదత్త చామరాజ్ వడియార్ నుంచి అత్యంత ప్రతిష్టాత్మక రాయల్ ఇన్‌స్పైర్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నారు. మైసూర్ మహారాజా సాయి ట్రస్టు సేవల గురించి తెలుసుకొని అభినందించారు. విజయసాయికుమార్ మాట్లాడుతూ రాజా చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జీవితంలో మరుపురాని ఘట్టం అన్నారు. కార్యక్రమంలో పాన్ ఇండియా సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్, సీఈవో అద్దంకి రాజా పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న విజయసాయికుమార్

సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుత్తి

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ సూచించారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఈ ఏడాది బీటెక్, ఎంసీఏ, ఎంబీఏ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గేట్స్ హానర్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. వికె.పద్మావతమ్మ మాట్లాడుతూ అకడమిక్స్‌లో రాణించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా కళాశాలలో అవార్డులు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, ఎఓ ఇంతియాజ్‌బాషా, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు నవీన్‌కుమార్, బ్లెస్సి, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హానర్ అవార్డులు అందుకున్న విద్యార్థులతో కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ


వంశీకృష్ణ రాము

ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికా ర్జున ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ లక్ష్యం, ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ చేస్తున్న పోరాటాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగంలో అనుసరిస్తున్న విధానాలను విద్యార్థులకు వివరించారు. పట్టణ అధ్యక్షులుగా హెచ్.రాము, ఉపాధ్యక్షులుగా దర్శన్, లోకేష్, మైలారా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎన్.వంశీకృష్ణ, సహాయ కార్యదర్శులుగా ఎన్.మోహన్, అజయ్, కమిటీ సభ్యులుగా అభి, దేవరాజ్, టి.వంశీ, జి.భరత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలు, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, ప్రభుత్వ విద్య పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామని తెలిపారు.

ఆర్‌డిఓ కేశవ నాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉత్తమ సేవలు అందించిన అధికారిగా అవార్డు స్వీకరించిన ఆర్‌డిఓ కేశవ నాయుడకు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్.దాస్ అభినందనలు తెలిపారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయంలో కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, దొడ్డప్ప, రామాంజి, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

ప్రజాశక్తి-పుట్లూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలోదాతలు ఆర్.ఓబులేసు, ఎంవి.వెంకటసుబ్బయ్య, వెంకట్రామిరెడ్డి, కుందు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు చేయించండి

ప్రజాశక్తి-ఉరవకొండ

మండలంలోని రేణుమాకులపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో తాగునీటి పైపులైన్ లీకేజీ అవుతుందని, తద్వారా తాగునీరు కలుషితమవుతుందని దళిత గిరిజన హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే బి.రమేష్ తెలిపారు. కాలనీవాసులు కలుషితనీరు తాగి రోగాలు బారిన పడే అవకాశం ఉందని పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే పైపులైన్ మరమ్మతులు చేయించాలని ఆయన కోరాడు. ఈ మేరకు ఎంపిడిఓ రవిప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.

రేపు పింఛన్ల వెరిఫికేషన్

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో సామాజిక భద్రత పింఛను రూ. 15వేలు పొందుతున్న 35 మంది లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను బుధవారం అధికారులు పరిశీలిస్తారని ఎంపిడిఓ అలివేలమ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గరుగుచింతలపల్లిలో ఐదుగురు, కోమటికుంట్ల-1, పి.చింతలపల్లి-1, గోపు రాజుపల్లి-2, సి.వెంకన్నపల్లి-1, కొండేపల్లి-3, ఎస్.గూడూరు-2, తక్కల్లపల్లి-1, నాయకునిపల్లి-1, పుట్లూరు-2, కందికాపుల-2, చింతకుంట-2, కొండాపురం-2, సూర్యపల్లి-2, కడవకల్లు-4, వెల్లుట్ల-1, మడుగుపల్లి-2, మడ్డిపల్లెలో ఒకరు ఈ రకం పింఛన్లు పొందుతున్నారని ఎంపిడిఓ తెలి పారు. వీరందరూ బుధవారం తప్పనిసరిగా ఇంటి వద్దనే ఉండాలని వైద్యులు వచ్చి పరిశీలిస్తారని తెలిపారు.

ఉద్యాన రైతులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

కొత్త తోటల పెంపకం కింద ఉద్యాన శాఖ మండలంలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రోత్సాహకాలు ఇస్తుందని సంబంధిత అధికారి కృష్ణతేజ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అరటి, బొప్పాయి, చీని, దానిమ్మ, జామ, నేరేడు తోటలు, కూరగాయల సాగుచేస్తే 40-50 శాతం రాయితీ అందుతుందన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కాలనీల్లో ఆకుల బాబు పర్యటన

ప్రజాశక్తి-నార్పల

స్థానిక చైతన్య కాలనీ, బెల్దారీ కాలనీల్లో సోమవారం టిడిపి నాయకులు ఆకుల బాబు పర్యటించి నీరు, డ్రెయినేజీ, విద్యుత్, తదితర సమస్యలను గుర్తించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


కాలనీలో పర్యటిస్తున్న ఆకుల బాబు

లఘు చిత్రోత్సవ వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు, చిత్ర దర్శకుడు రషీద్‌బాషా ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని జెజె కన్వెన్షన్ హాలులో 7వ లఘు చిత్రోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా మీనాక్షమ్మ ఫౌండేషన్ అధినేత రవికాంత్‌రమణ, ట్రినిటీ హాస్పిటల్ అధినేత విజయ్ కుమార్, అబ్బా టీవీ హరిప్రసాద్, ప్రోక్సో యాప్ అధినేత సుధీర్, జిఎంఎస్ గ్యాలరీ అధినేత సురేష్, అనంతపురం డిస్కవర్ ఛానల్ అధినేత అనిల్ కుమార్, ఫిలిం సొసైటీ గౌరవాధ్యక్షులు నబి రసూల్, తోట బాలన్న, సొసైటీ సభ్యులు యాంకర్ రమేష్, కత్తి విజయ్ కుమార్, సామాజిక కార్యకర్త జాకీర్ హుస్సేన్, అనంత వెలుగు టీవీ రెడ్డి, అల్తాఫ్, ప్రసాద్, నగర ప్రముఖులు హాజరై జ్యోతి ప్రజ్వ లన చేశారు. వారు మాట్లాడుతూ ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అనంతపురం ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ఏటా లఘు చిత్రాలను నిర్మించే కళాకారులకు వివిధ కేటగిరీల్లో అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. ఈ సంవత్సరం జిఎంఎస్ గ్యాలరీ సురేష్ సహకారంతో హైదరాబాద్‌కు చెందిన స్క్రిప్ట్ రైటర్ దుర్గా రమేష్ రెండు రోజులపాటు ప్రతేక శిక్షణ తరగతలు నిర్వహించి విజేతలకు రూ. 50 వేల బడ్జెట్‌తో లఘు చిత్రాన్ని నిర్మించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు ఇప్పటికే 85కి పైగా లఘు చిత్రాలు వచ్చాయని, నగరంలోని విద్యుత్ నగర్-2 విద్యుత్ కళాభారతిలో రెండు రోజుల పాటు ప్రదర్శిస్తామన్నారు. అందులో ఎంపికైన చిత్రాలకు ఫిబ్రవరి 2వ తేదీ బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమం లో షార్ట్ ఫిలిమ్స్ డైరెక్టర్లు, యాక్టర్లు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.


లఘు చిత్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

జిల్లా టిడిపి కార్యాలయంలో సంబరాలు

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రకి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనను అంతమొందించేందుకు నారా లోకేష్ యువగళం ద్వారా ముందుకొచ్చారన్నారు. ఆ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలనే మార్చిందన్నారు. కూటమికి 164 సీట్లు వచ్చాయంటే అది యువగళం వల్లే అన్నారు. అప్పట్లో అరాచకాలు చేసిన వారిపై నారా లోకేష్ రెడ్ బుక్ రాశారు. అందులో పేర్లున్న వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నారని తెలిపారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసాద్

'యువగళం' రాష్ట్ర రాజకీయాలనే మార్చింది

నార్పల : జగన్ ప్రభుత్వ అరాచక పాలనపై ఆనాడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర రాష్ట్ర రాజకీయాలనే మార్చిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు కారణమైన నారా లోకేష్ యువగళం పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తయ్యాయన్నారు. పాదయాత్రకు జగన్ ప్రభుత్వం ప్రతిచోటా అడ్డంకులు, ఇబ్బందులు సృష్టించినా లోకేష్ దిగ్విజయంగా పూర్తి చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రావడానికి యువగళం పాదయాత్ర దోహదపడిందన్నారు.



టిడిపి, సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

ప్రజాశక్తి-శింగనమల

శింగనమలకు రోడ్డు ఏర్పాటుపై సోమవారం టిడిపి, సిపిఐ ఆధ్వర్యంలో వినూత్నంగా చీపుర్లతో రోడ్లు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు డి.చిన్నప్పయాదవ్, టిడిపి సీనియర్ నాయకులు వేంకటేష్ మాట్లాడుతూ హైవే అధికారుల నిర్లక్ష్యం వల్ల అనంతపురం నుంచి అమరావతికి పోయే సిక్స్ వే 544-డి రహదారిని మరువ కొమ్మ నుంచి శింగనమలకు వచ్చే రహదారి మూసుకుపోయిందని, తక్షణమే శింగనమలకు రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఇకనైనా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, కలెక్టర్ వినోద్ కుమార్ స్పందించి అనంతపురం-శింగనమల వచ్చే రహదారిలో బస్టాప్ ఏర్పాటు చేసి గతంలో మాదిరి తాడిపత్రి-అనంతపురం తిరిగే ఆర్టీసీ బస్సులను పాత రోడ్డు నుంచి తిరిగేటట్లు ఆదేశాలు ఇవ్వాలని, హైవే పక్కన ఉన్న గుట్టను చదును చేసి పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధుయాదవ్, చేనేత మధు, బయన్న, రామాంజనేయులు, వీరనాగప్ప, టిడిపి నాయకులు ఎర్రిస్వామి, శంకర, జడేజా, మసూద్, చలపతి, తదితరులు పాల్గొన్నారు.


రోడ్లు ఊడుస్తున్న టిడిపి, సిపిఐ నాయకులు

జ్వరాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-యాడికి

తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు సోమవారం సచివాలయం-3లో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు మలేరియా, డెంగీ, చికెన్‌గునియా, టైఫాయిడ్ జ్వరాలపై అవగాహన కల్పించారు. జ్వరపీడితులు పిహెచ్‌సికి వెళ్లి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. అనంతరం ల్యాబ్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ల్యాబ్‌లో డెంగీ, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గునియా పరీక్షలు నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్ శిరీషకు సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ జుబేదా, పిహెచ్‌ఎన్ వెంకటలక్ష్మమ్మ, సూపర్వైజర్ రాంప్రసాద్‌గౌడ్, ఆశా కార్యకర్తలు నాగసులోచన, లక్ష్మీ, లీలావతి పాల్గొన్నారు.

సబ్ సెంటర్ తనిఖీ

ఉరవకొండ : వజ్రకరూరు మండలంలోని చాబాల గ్రామ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సర్పంచి మల్లెల జగదీష్ సందర్శించి సిబ్బంది అటెండెన్స్, రికార్డ్సను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి పావని, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.


చాబాలలో రికార్డులను పరిశీలిస్తున్న సర్పంచి జగదీష్

రైల్వే కాంట్రాక్టర్‌పై కేసులు నమోదు చేయాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

మండలంలోని కసాపురం గ్రామ సమీపంలో చెన్నప్ప కొట్టాల రోడ్ క్రాస్ వద్ద ప్రభుత్వ ఆధీనం లో ఉన్న గుట్టను తవ్వి ఎర్ర మట్టిని తరలిస్తున్న రైల్వే కాంట్రాక్టర్ అప్పారావుపై రెవెన్యూ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం పార్టీ నేతలతో కలిసి గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైల్వే లైన్ నిర్మాణం కోసం అక్రమంగా ఎర్రమట్టి తరలించి గుట్టను లూటీ చేశారన్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి హిటాచి, వాహనాలను సీజ్ చేసి, రైల్వే కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనిచో ఆందోళనలు చేపడతామన్నారు. ఆయనతో పాటు జిలాన్, నారాయణ, షేక్షావలి, బాషా, గోపి ఉన్నారు.


ఎర్రమట్టి తరలించిన గుట్టను పరిశీలిస్తున్న నాయకులు

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి-కణేకల్లు

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని గోపులాపురం మాజీ సర్పంచ్ బసవరాజు సూచించారు. మండలంలోని పూలచెర్ల జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 500 మందికి సోమవారం ఆయన జామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ. 25వేలు, రూ. 10వేలు, రూ. 5వేలు బహుమతులు ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు నగేష్‌రెడ్డి, గోపాల్, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జామెట్రీ బాక్స్ అందజేస్తున్న బసవరాజు


అగ్నికి ఆహుతైన దానిమ్మ తోట

దానిమ్మ తోటకు నిప్పు

ప్రజాశక్తి-కళ్యాదుర్గం రూరల్

కంబదూరు మండలంలోని కర్తనపర్తి గ్రామంలో రైతు నాగేంద్ర తన 10 ఎకరాల్లో 4,500 దానిమ్మ చెట్లు సాగుచేస్తున్నాడు. సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు వాటికి నిప్పు పెట్టడంతో ఆరేళ్ల చెట్టన్నీ మంటల్లో కాలి బూడిదయ్యాయి. చెట్లకు నీటి సదుపాయం కోసం ఏర్పాటు చేసిన డ్రిప్ పరికరాలు ఆ మంటల్లో ధ్వంసమయ్యాయి. దీంతో సుమారు రూ. 10 లక్షలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు. సంబంధిత అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని రైతు కోరాడు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో మద్యం విక్రేతను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అందిన సమాచారం మేరకు ఆ గ్రామానికి వెళ్లి మద్యం అమ్ముతున్న రామకృష్ణను అదుపులోకి తీసుకొని అతడి నుంచి 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

'ఉపాధి' పనులు కల్పించాలి

ప్రజాశక్తి-శింగనమల

కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించి వలసలను అరికట్టాలని వసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎపి వ్యకాసం ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో తహశీ ల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎంపిడిఓ నిర్మలకుమారి, అధికారు లకు వినతిపత్రం అందజేశారు. భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఏడాదిలో 200 రోజులు పని కల్పించి రోజుకు రూ. 600 కూలి ఇవ్వాలని కోరారు. రైతులకు కాంప్లెక్స్ ఎరువులు, వంద శాతం సబ్సిడీతో అందించాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో శ్రీనివాసులు వెంకటస్వామి, ఎర్రిస్వామి. లక్ష్మీనారాయణ ఆంజనేయులు ఉన్నారు.

న్యాయం చేయాలని రైతుల వినతి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని కొలగానహల్లి గ్రామంలో రీసర్వే పేరుతో దళితుల భూములను వాగు భూములుగా పొందుపరిచి తమకు అన్యాయం చేశారని, న్యాయం చేయాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన రైతులు శివ, లింగన్న, హనుమంతు తహశీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందజేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ అధికారులు రీ సర్వే పేరుతో దళితులకు చెందిన 70 ఎకరాల భూమిని వాగు భూముల్లో చేర్చారన్నారు. తాము ఇప్పటికే బ్యాంకుల్లో అప్పులు తీసుకున్నామని, వానికి రెన్యువల్ చేయడానికి వెళ్తే చెల్లుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మా భూములు మాకు దక్కేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు

గణతంత్ర వేడుకల్లో వజ్రకరూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉరవకొండ

అనంతపురంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో వజ్రకరూరు జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రతిభ చాటారు. వారు హెచ్‌ఎం స్వర్ణలత ప్రోత్సాహంతో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్‌గా ఉపాధ్యాయురాలు ప్రభావతి వ్యవహరించారు. విద్యార్థులకు కలెక్టర్ వినోద్ కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులు, కెప్టెన్‌ను సర్పంచి మోనాలిసా, హెచ్‌ఎం స్వర్ణలత, ఉపాధ్యాయులు అభినందించారు.


గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు